నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

ఆదివారం 11 జూన్ 2023

తల్లులకు చట్టాలపై అవగాహన



నవతెలంగాణ-రామారెడ్డి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని రెడ్డి పేటలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లులకు చట్టాలపై అవగాహన, తల్లులకు, పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్వాడీ సిబ్బంది, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 485 కేసుల పరిష్కారం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

లోక్ అదాలత్‌లో 485 కేసులు పరిష్కారమైనట్టు మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి హారిక శనివారం తెలిపారు. వీటిలో పిటి కేసులు 394, 40,050 జరిమానా, అబ్కారీ 08, రూ.40వేలు రికవరీ, బ్యాంకు కేసులు 8, రూ.4లక్షల 3వేలు రికవరీ, క్రిమినల్ కేసులు 72, రూ.87 వేలు జరిమానా, భరణం 03, భార్య భర్తలను కలిపినట్టు తెలిపారు.



లోక్ అదాలత్ నిర్వహిస్తున్న దృశ్యం

అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం

19న జీపు జాత



జీపుజాత పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

- జయప్రదం చేయండి
- సీఐటీయూ పిలుపు

నవతెలంగాణ-కంఠేశ్వర్

అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 19న జరిగే రాష్ట్ర జీపు జాతాను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, జిల్లా కోశాధికారి పి.చంద్రకళ, గౌరవాధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రధానంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు రూ.26 వేలు వేతనం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పుకనుగుణంగా గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం పెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు రాష్ట్ర జాత చేపడుతుందని వివరించారు. ఆదిలాబాద్‌లో ప్రారంభమయ్యే జాత ఈనెల 19న నిజామాబాద్ జిల్లాలో కొనసాగుతుందని 19న ఉదయం ఆర్మూర్ పట్టణంలో, మధ్యాహ్నం నిజామాబాద్ నగరంలో జాత నాయకులకు స్వాగతం పలకనున్నట్టు తెలిపారు.

ఈ జాతను జయప్రదం చేయటానికి అంగన్వాడీ ఉద్యోగులందరూ కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం జీపు జాతకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మంగాదేవి, శివరాజమ్మ వాణి, సూర్య కళ, అరుణ, సరిత, జ్యోతి, లావణ్య, విజయ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బాసటగా

నవతెలంగాణ-రామారెడ్డి

ఖానాపూర్ తాండకు చెందిన షేక్ యూసుఫ్ నివాసపు గుడిసె శుక్రవారం ఉదయం దగ్ధం అవడంతో మండల వైస్ ఎంపీపీ ముత్తినేని రవీంద్రరావు, స్థానిక ఉపసర్పంచ్ సర్మన్‌నాయక్‌తో కలిసి 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను శనివారం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక పంచాయతీ కార్యదర్శి రాములు, తాండవాసుడు శ్రీనివాస్, కొమ్రియా, మాన్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన సాధ్యం

- స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి
- ఘనంగా సుపరిపాలన దినోత్సవం
- పలు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కోటగిరి

బీఆర్ఎస్‌తోనే సుపరిపాలన సాధ్యమని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పోతంగల్ మండల కేంద్రంలో శనివారం 'సుపరిపాలన దినోత్సవం' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మొట్టమొదట రూ.2కోట్లతో నూతనంగా నిర్మించే మండల కాంప్లెక్స్ భవన నిర్మాణానికి పోచారం శ్రీనివాస్‌రెడ్డి శంకుస్థాపన చేసి మాట్లాడారు. అందరం కలిసి పనిచేయాలనే ఉద్దేశాన్ని తెలపడానికే సుపరిపాలన దినోత్సవ కార్యక్రమమని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పరిపాలన సంస్కరణలు తీసుకువచ్చామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన జరగడంతో నూతన రెవెన్యూ డివిజన్లు, మండలాలు, గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేశామని వివరించారు. మున్సిపాల్టీలు 62 నుంచి 142కు పెంపు, 2014కు ముందు నాలుగు మండలాలుగా ఉన్న బాన్సువాడ నియోజకవర్గం ప్రస్తుతం తొమ్మిది మండలాలు, ఒక మున్సిపాలిటీగా ఏర్పడిందని, ప్రజలకు పరిపాలన దగ్గరగా ఉండడం కోసమే దూరభారం లేకుండా నూతన మండలాలు, గ్రామాలను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు, ఇప్పటికి చాలా తేడా ఉన్నదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బాన్సువాడ నియోజకవర్గంపై ప్రత్యేకంగా ప్రేమ ఉండడంతో నిధులు భారీగా రావడంతో, గ్రామాలలో మౌళిక సౌకర్యాలు కల్పించామని చెప్పారు. షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, గ్రామాలలో అందరూ కలిసి, గ్రూపులు, తగాదాలు లేకుండా ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి అధికారులను కలుపుకుని పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని సూచించారు. ప్రజలు నాయకుల దగ్గరకు కాదు.. నాయకులే ప్రజల దగ్గరకు వెళ్ళి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి అర్హులైన వారికి అందించాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందించే విధంగా ప్రజాప్రతినిధులు ఇల్లిల్లు తిరిగి నల్లాలు పెట్టించాలని చెప్పారు. నియోజకవర్గంలో పేదలు తక్కువ ఖర్చుతో పెండ్లిళ్ళు చేసుకోవడానికి 100 జనరల్ ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నామని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రోడ్లు, రవాణా సౌకర్యాలు పెంచాలని అన్నారు. పరిపాలించే రాజు బాగుంటే రాజ్యం, ప్రజలు బాగుంటారని తెలిపారు. పక్కనే ఉన్న మహారాష్ట్రలో తెలంగాణ పథకాలు లేవని అక్కడి ప్రజలు బీఆర్ఎస్ పార్టీ పాలన కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగాధర్ మాతృవియోగంతో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత శ్రీనివాసరావు, జెడ్పీటీసీ శంకర్ పటేల్, ఎంపీడీవో మనోహర్‌రెడ్డి, మండల రైతు కన్వీనర్ కొల్లూరు కిషోర్ బాబు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏజాస్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ అమీద్, పోతంగల్ గ్రామ సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ వీరేశం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



కాంప్లెక్స్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్

సినీనటుడు బాలకృష్ణ జన్మదిన వేడుకలు



బాలకృష్ణ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న ఎన్నారై బృందం

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రముఖ సినీ నటుడు బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా శనివారం ఎన్టీఆర్ సేవా సమితి కువైట్ ఎన్నారై ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు సంబురంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నారై కువైట్ అధ్యక్షులు బట్టు స్వామి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ సూచనలు సలహాలతో గల్ఫ్ దేశాలలో ఎదురవుతున్న ఇబ్బందులు, సమస్యలపై కృషి చేస్తూ సమయాను కూలంగా ఇటువంటి సంబరాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఎన్నారై కువైట్ అధ్యక్షుడు బట్టు స్వామి ,చుండు, బాల్ రెడ్డి నాయుడు, నాగ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, కొండ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఓటర్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

ఓటర్ల సర్వేను త్వరగా పూర్తి చేయాలని ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. దోమకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం బీయల్‌ఓలతో ఓటర్ల సర్వేపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నూతనంగా ఓటర్ల వివరాలు నమోదు చేయాలని, ఓటర్ల ముసాయిదా జాబితాలోని వివరాలను సవరణ కార్యక్రమం ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కౌశిక, ఆర్ఐ మహేందర్, బీయల్‌వోలు ఉన్నారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌కు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని బూరుపల్లి గ్రామానికి చెందిన కండరావు పటేల్ బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గత ఐదు రోజుల క్రితం పని నిమిత్తం బిచ్కుందకు వెళ్ళినప్పుడు ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై పడి ప్రమాదానికి గురైన ఖండేరావు పటేల్‌ను జుక్కల్ ఎమ్మెల్యే హనుమాన్ షిండే శనివారం పరామర్శించారు. అతని ఆరోగ్య విషయం తెలుసుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, బిచ్కుంద ఎంపీపీ అశోక్ పటేల్, గుండెరావు పటేల్, కుషాల్ తదితరులు ఉన్నారు.

రూ.300 ఉంటేనే పెట్రోల్

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలో ఓ బంక్ యజమాని విచిత్రమైన నిబంధనలు పెట్టాడు. రూ.300 ఉంటేనే స్వైప్ ద్వార పెట్రోల్ కొడతామని నిబంధనలు పెట్టడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా ఏడు పెట్రోల్ బంక్‌లు ఉన్నాయి. కానీ ఓ పెట్రోల్ బంక్‌లో మాత్రం ఏటీఎం ద్వారా స్వైపింగ్ చేసి పెట్రోల్ కొట్టించాలంటే రూ.300 తప్పనిసరి చెల్లించాల్సిందేనని వాహనదారులు అంటున్నారు. తద్వారా బంక్ యాజమాన్యానికి, వాహనదారులకు నిత్యం గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి నిబంధనలు పాటిస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

బీఆర్ఎస్‌తోనే సంక్షేమ ఫలాలు

- సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టండి
- జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే

నవతెలంగాణ-మద్నూర్

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే అన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన డొంగ్లి మండలాన్ని నూతన మండల సంబరాలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమంతు షిండే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మరొక్కసారి అవకాశం ఇచ్చి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కార్యక్రమంలో డొంగ్లి సింగిల్ విండో చైర్మన్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ రామ్‌పటేల్, ఉమ్మడి మద్నూర్ మండల జెడ్పీటీసీ సభ్యురాలు అనిత, స్థానిక సర్పంచ్ మాధవి శశాంక్ పాటిల్, రైతు సమన్వయ కమిటీ మండల కన్వీనర్ దిగంబర్ పాటిల్, బీఆర్ఎస్ డొంగ్లి మండల అధ్యక్షులు శశాంక్ పాటిల్, తహసీల్దార్ క్రాంతి కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే

21న బాన్సువాడకు మందకృష్ణ మాదిగ రాక



మాట్లాడుతున్న దల్లా సురేష్

నవతెలంగాణ-నసురుల్లాబాద్ (బాన్సువాడ)

కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో నిర్వహించే ఎస్సీ వర్గీకరణ సాధన సభకు ముఖ్య అతిథిగా మహాజననేత మంద కృష్ణ మాదిగ వస్తున్నట్టు నాయకులు దల్లా సురేష్ తెలిపారు. శనివారం బాన్సువాడ పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 21న బాన్సువాడలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నియోజకవర్గ సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహాజన నేత మందకృష్ణ మాదిగ హాజరు కానున్నారని, ఎస్సీ వర్గీకరణ సాధన మహాజన రాజ్యాధికారం లక్ష్యంగా నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కావున మాదిగ, మాదిగ ఉప కులాల యువత అధిక సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దుర్కి బాల్‌రాజ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఎం.శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు, కల్లూరు గంగారాం, సంగెం సాయిలు, హొన్మండ్లు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ రథం అందజేత

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని భూంపల్లి గ్రామంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు రూ.3లక్షల విలువ చేసే వైకుంఠ రథం గ్రామపంచాయతీకి అందజేశారు. గ్రామంలో తమ వంతు ఏదైనా సహకారం అందించాలని 32 మంది సభ్యులు గల నేతాజీ సంఘం సభ్యులు నిరుపేదలు చనిపోతే శ్మశాన వాటికకు తీసుకెళ్లడం ఇబ్బందిగా ఉంటుందని, దీంతో పాటు చివరి మజిలీ తమ వంతు సహకారం అందించాలని ఉద్దేశంతో వైకుంఠ రథం తయారు చేయించి అప్పగించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలితతో కలిసి ఉమ్మడి సదాశివానగర్ మాజీ జెడ్పీటీసీ పడిగేలా రాజేశ్వర్‌రావు యువకులను అభినందించారు. అంతేకాకుండా వైకుంఠరథాన్ని ఉంచడానికి అవసరమైన షెడ్డుకు విరాళాలు సేకరించి ఏర్పాటు చేస్తామని గ్రామపెద్దలు అంగీకరించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులకు త్వరలో సన్మానం చేయనున్నట్టు మాజీ జడ్పీటీసీ రాజేశ్వర్‌రావు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిలు, బీఆర్ఎస్ నాయకుడు రమేష్, మాజీ సర్పంచ్ భాస్కర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ కాశీనాథ్, మాజీ వీడీసీ అధ్యక్షుడు కుమ్మరి కాశయ్య, బాలచందర్, లింగం, నేతాజీ యువజన సంఘం సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



పలు గ్రామాల్లో కుస్తీ పోటీలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని ఆయా గ్రామాల్లో శనివారం కుస్తీ పోటీలు నిర్వహించినట్టు తెలిపారు. మండలంలోని పర్మళ్ళ గ్రామంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. టెంకాయ కుస్తీ నుంచి మొదలుకొని వెండి కడియాల వరకు కుస్తీ పోటీలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి మల్లయోధులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ శంకర్ కుస్తీ పోటీల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు.



కుస్తీకి తలపడుతున్న మల్లయోధులు

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాం నాయక్

నవతెలంగాణ-గాంధారి

కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతీరాం నాయక్ అన్నారు. గాంధారి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆశావర్కర్లకు, అంగన్వాడీలకు, పంచాయతీ కార్మికులకు, అలాగే మిషన్ భగీరథ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మరిచిపోయి నాలుగు కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక హక్కులని కాల రాసిందని అన్నారు. కార్మికులు ఉద్యోగులు హక్కుల కోసం కొట్లాడడానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగ భద్రతతో పాటు నెలసరి ఉద్యోగ జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పశుమిత్ర వాళ్లకు మాత్రం జీతాలు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించుకుంటుందని ప్రభుత్వంపై మండిపడ్డారు. సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ నాయకులు కమ్మరి సాయిలు, ప్రకాష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాములు, కారోబార్ సంఘం నాయకులు లక్ష్మీనారాయణ, అంగన్వాడీ సంఘం నాయకులు సురేఖ, ఆశావర్కర్ నాయకులు గంగామణి, సంధ్య, పశుమిత్ర సంఘం నాయకులు సవిత, జీపీ నాయకులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోతీరాం నాయక్

సదాశివనగర్‌లో కరెంట్ కోతలు

- అధికారుల ఇష్టారాజ్యం
- పట్టించుకోని ప్రజాప్రతినిధులు



నవతెలంగాణ-సదాశివనగర్

సదాశివనగర్ మండలంలో కరెంట్ కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇష్టానుసారంగా కరెంట్ కట్ చేయడంతో అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలే ఎండకాలం అయిన నేపథ్యంలో ప్రజలు ఉక్కపోతతో సతమతమవుతున్నారు. ఈ సమయంలో అధికారులు ఇష్టానుసారంగా కరెంట్‌ను కట్ చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. కరెంట్ అధికారులకు కరెంట్ బిల్లు వసూలుపై ఉన్న శ్రద్ధ కరెంట్ సరఫరా మీద లేదని చిరువ్యాపారులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి కరెంట్‌కు అంతరాయం లేకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఏసీపీ ప్రభాకర్ రావుకు అదనపు ఎస్పీగా పదోన్నతి

నవతెలంగాణ-ఆర్మూర్

హెూంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్ ఉత్తర్వుల ఆదేశానుసారం తెలంగాణలోని పలువురు పోలీస్ అధికారులకు పదోన్నతులు లభించగా జిల్లాలోని ఆర్మూర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాయల ప్రభాకర్ రావు అదనపు ఎస్పీగా పదోన్నతి పొందినారు. ఈ సందర్భంగా శనివారం రూరల్ సిఐ గోవర్ధన్ రెడ్డి, స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ సురేష్ బాబు,, ఎస్సైలు రాము, శివరాం శుభాకాంక్షలు తెలిపారు.



భర్త మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని కోమన్‌పల్లి గ్రామానికి చెందిన తన భర్త మృతికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు ధనలక్ష్మి తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి... నిమ్మ నవీన్ (36) మిషన్ భగీరథలో పైపు జాయింటరుగా విధులు నిర్వహిస్తున్నారని, ఈనెల 8న బైకుపై మిషన్ భగీరథ పైప్‌లైన్ పని నిమిత్తం బయలు దేరారని, కొద్దిసేపటికి 44 జాతీయ రహదారి పెర్కిట్ బైపాస్ యూటర్న్ దగ్గర కారుతో ఢీకొనడంతో తన భర్త తలకు కాళ్లకు తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే చనిపోయాడని తెలిపారు. మృతికి కారణమైన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.

ప్రజాబాహుళ్యం బాగుకోసమే న్యాయసేవల చట్టం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల
- జాతీయ లోక్ అదాలత్ విజయవంతం
- 52 మోటారు రోడ్డు ప్రమాద నష్టపరిహార దావాల్లో 4కోట్ల 67 లక్షల 46 వేలకు గాను అవార్డులు జారీ
- ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల కేసులలో 20లక్షల మొండి బకాయిలు రాజీపద్ధతిన వసూలు
- మొత్తం 7300 కేసుల పరిష్కారం

నవతెలంగాణ-కంఠేశ్వర్/ఆర్మూర్

ప్రజల మధ్య దీర్ఘకాలిక శత్రుత్వాలు, కక్షలు ఉండరాదనే మంచి సంకల్పంతో న్యాయసేవల చట్టం రూపొందించారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల తెలిపారు. ప్రజలందరి బాగుకోసమే న్యాయసేవల చట్టం అమలు చేసుకుంటున్నామని అన్నారు. జిల్లాకోర్టు ఆవరణలోని న్యాయసేవ సదన్‌లో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రధానోపన్యాసం చేశారు. ఒక వివాదం వ్యక్తుల మధ్య వివాదానికి కారణమై అది సివిల్, క్రిమినల్ చర్యలకు దారి తీస్తుందని పేర్కొన్నారు. ఏ వివాదం అయిన పౌరులను తాత్కాలికంగా వేరు చేసిన శాశ్వతంగా దూరం చేయరాదనే చట్టం ముఖ్యుద్దేశమని ఆమె వెల్లడించారు. ప్రగతికాముక వ్యవస్థ నిర్మాణానికి వ్యక్తుల వ్యక్తిగత కక్షలు కారణం కారాదని అన్నారు. ప్రజలందరు ఉమ్మడిగా చట్టాల ప్రయోజనాలు స్వీకరించాలని మహాసంకల్పానికి సహకరించాలని అభ్యర్థించారు. లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ దావాలు పరిష్కారించుకుంటే ఎగువ న్యాయస్థానాలలో అప్పీలుకు అవకాశం లేదని తెలిపారు. ప్రతి లోక్ అదాలత్ జిల్లా ప్రజల నుండి ఆదరణ లభిస్తోందని మునుముందు మరింత ప్రోత్సాహాన్ని అందివ్వాలని జిల్లాజడ్జి సునీత కోరారు. అదనపు జిల్లాజడ్జి కనక దుర్గ మాట్లాడుతూ పూర్వ కాలంలో ప్రజల మధ్య ఏర్పడిన వివాదాలను పంచాయతీ పద్ధతిన పరిష్కరించే విధానమే నేటి లోక్ అదాలత్ విధానమని తెలిపారు.భారత రాజ్యాంగాన్ని చదవాలని హక్కులు, బాధ్యతలు తెలుస్తాయని అన్నారు.సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలలోని బాధితులకు బాసటగా న్యాయసేవ సంస్థ నిలుస్తున్నదని ఆమె తెలిపారు. అదనపు జిల్లాజడ్జిలు షౌకత్ జహాన్ సిద్ధికి, శ్రీనివాస్ మాట్లాడుతూ న్యాయంకోసం న్యాయస్థానాలను ఆశ్రయించే న్యాయార్థులకు అండగా న్యాయవ్యవస్థ నిలుస్తుందని అన్నారు. న్యాయసేవ సంస్థ లక్ష్యాలను, ఆశయాలను సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి వివరించారు. ప్రతి లోక్ అదాలత్ కు న్యాయవాదులు సంపూర్ణ సహాయ,సహకారాలు అందిస్తున్నారని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాసు చండక్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బు,గోపికృష్ణ,గవర్నమెంట్ ప్లీడర్ శ్రీహరి ఆచార్య, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ యెండల ప్రదీప్, బార్ ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, సంస్థ ప్యానెల్ న్యాయవాదులు ప్రవీణ,మానస, రజిత,సదానండ్మానిక్ రాజు,జగన్ గౌడ్ ,ప్రభుత్వ, ప్రైవేటు రంగ బ్యాంకుల అధికారులు, కక్షిదారులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: మాట్లాడుతున్న జడ్జీ కుంచాల సునీత

మొత్తం 7300 కేసులు పరిష్కారం...శనివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ దావాలు మొత్తం 7300 రాజీ పద్ధతిన పరిష్కరించినట్లు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి తెలిపారు. మోటారు రోడ్డు ప్రమాద నష్ట పరిహార దావాలలో రోడ్డు ప్రమాద బాధితులకు 4 కోట్ల 67 లక్షల 46 వేల 344 రూపాయలకు గాను అవార్డులు జారిచేశామన్నారు.

"రోడ్డు ప్రమాద దావాలో 90 లక్షలకు అవార్డు"

నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట నివాసి ప్యానెల్ గ్రేడ్ హెడ్ మాస్టర్ అల్లంరాజు భాస్కర్ రాజా రావు మోటారు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దావా లో కోటి ముప్పై లక్షలకు నష్టపరిహారం కోరగా బాధిత కుటుంబ సభ్యులు, శ్రీరామ్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ మధ్య రాజీ కుదిర్చి 90 లక్షలగాను అవార్డును జిల్లాజడ్జి సునీత, అదనపు జిల్లాజడ్జి కనక దుర్గ అందజేశారు.

ఆర్మూర్:పట్టణ న్యాయస్థానం ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సరసం చిన్న రెడ్డి ఆధ్వర్యంలో, సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి నసీం సుల్తాన అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో కక్షి దారులకు లోక్ అదాలత్ ఉద్దేశాన్ని తెలిపి రాజీ మార్గమే రాజు మార్గమని వివరించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి ఈ కార్యక్రమం ద్వారా గెలుపు ఇరు పక్షాలకు చెందుతుందని, రాజీ మార్గం అనేది భగవత్ గీతలో శ్రీకృష్ణుడు నుంచే ఉందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సరసం చిన్న రెడ్డి వివరించారు. కార్యక్రమంలో రెండవ తరగతి మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్, బార్ అసోసియేషన్ గ్రంథాలయ కార్యదర్శి తుమ్మ సుకేష్, అడిషనల్ పిపి అవారి రమేష్, పిపి పారిక రాజేశ్వరి, సీనియర్ న్యాయవాదులు జక్కుల శ్రీధర్,తలారి పోషన్న, దేవన్న ,,యస్ బి ఐ, యూనియన్ బ్యాంకు మేనేజర్లు కక్షి దారులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో..

నేడు గ్రూప్ వన్ పరీక్షలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నేడు గ్రూప్-1 పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, గ్రూప్-1 పరీక్షకు జిల్లాలో 12861 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. 41 పరీక్ష సెంటర్లలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో లైజన్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లు, చీఫ్ సూపరింటెండెంట్లు పర్యవేక్షణలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలు తెలిపారు

తెలంగాణ సాహిత్య దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తెలంగాణ సాహిత్య దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 9.30 గంటలకు ఖిల్లా జైలులోని స్మారక మందిరంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. అనంతరం న్యూ అంబేద్కర్ భవన్‌లో జిల్లా స్థాయి కవి సమ్మేళనం ఉంటుందని, సాయంత్రం 7.00 గంటలకు ముషాయిరా ఉంటుందని అన్నారు. కవి సమ్మేళనం, ముషాయిరాలో పాలుపంచుకునే కవులు, కవయిత్రులు మూడు పద్యాలను లేదా 20 పంక్తులను మించని వచన కవిత చదవవలసి ఉంటుందని కలెక్టర్ సూచించారు. సాహితీవేత్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఎంప్లాయిూస్ జేఏసీ జిల్లా చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ, కలెక్టర్


శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ కవిత

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అలుక కిషన్‌ని ఆహ్వానించి, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నూతన కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సుపరిపాలన దినోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్మూర్ శాసనసభ్యులు పియుసి చైర్మన్ ఆశన్న గారి జీవన్ రెడ్డి కార్యక్రమానంతరం ఐడిఓసి టీఎన్జీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన అలుక కిషన్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు అలుక కిషన్‌ను గజమాలతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఉద్యోగుల వివిధ సమస్యలపై చర్చించారు.. అనంతరం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కలెక్టర్ ఛాంబర్ నందు అలుక కిషన్‌ను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు అదనపు కలెక్టర్ చిత్రా మిశ్రా టీఎన్జీవో జిల్లా కార్యవర్గం, టీఎన్జీవో యూనిట్ శాఖల అధ్యక్ష కార్యదర్శులు మరియు వివిధ శాఖల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు విచ్చేసి కిషన్‌ను ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ , టీఎన్జీవో మాజీ కార్యదర్శి సంఘం అమృత్ కుమార్ , సహాధ్యక్షులు చిట్టి నారాయణ రెడ్డి , సలహాదారులు ఆకుల ప్రసాద్ , కేంద్ర సంఘ గదిలో పోల శ్రీనివాస్, సతీష్ కుమార్ జిల్లా కార్యవర్గ సభ్యులు బి ఎల్ శంకర్ ,నాగరాజు ,వసుమతి దేవి, జాఫర్ హుస్సేన్ ,సత్యం, అతిక్, సుమన్, దినేష్, షికారి రాజు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను కనిపెట్టిన పోలీసులు

నవతెలంగాణ-ఏర్గట్ల

ఉప్లూర్ గ్రామానికి చెందిన ఫిర్దోష్ తన పని నిమిత్తం దోంచంద నుండి ఉప్లూర్ వెళ్ళే మార్గంలో తన ఫోన్ ను పోగొట్టుకున్నట్లు ఈ నెల 5 న ఏర్గట్ల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రాజు సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో ఫోన్‌ను వెతికి పట్టుకున్నట్టు తెలిపారు. ఫోన్ విలువ 18 వేలు ఉంటుందని, శనివారం ఫిర్యాదు దారుడికి ఫోన్‌ను అప్పగించినట్లు ఎస్సై రాజు తెలిపారు. కానిస్టేబుల్ రాము,హెూంగార్డు జగదీష్ ఉన్నారు.


ఫోన్‌ను అందజేస్తున్న ఎస్ఐ

పడగల్‌లో బోనాల పండుగ


బోనాలతో వెళ్తున్న ముదిరాజ్‌కులస్తులు

నవతెలంగాణ-వేల్పూర్

ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని రామాలయం నుండి ప్రధాన వీధుల గుండా పడగల్ గ్రామ శివారులో గల పెద్దమ్మ ఆలయం వరకుడప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బోనాలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు గడ్డం పెద్ద సాయన్న. బండి శ్రీధర్. గడ్డం నెహ్రూ. పెసరి కర్రన్న. గడ్డం మధు. వేద పండితులు రఘురామాచార్యులు. పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు.

గుర్తుతెలియని మహిళ శవం లభ్యం

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని కొండూరు గ్రామ శివారులో గల వాగు గడ్డ ప్రాంతంలో, పాత బావిలో శనివారం గుర్తుతెలియని మహిళ (42) శవం లభ్యమైనట్లు ఎస్సై నర్సింలు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉందని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. మహిళా అదృశ్యం కేసు తమ పోలీస్ స్టేషన్లో ఇంతవరకు నమోదు కాలేదని, శవం కుళ్ళిన స్థితిలో ఉందని చెప్పారు.

2కే రన్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మోర్తాడ్

ఈనెల 12న భీమ్‌గల్‌లో నిర్వహించే టు కే రన్ విజయవంతం చేయాలని ఎస్సై ముత్యంరాజ్ శనివారం తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే టు కె రన్‌లో మండలంలోని ప్రజాపతినిధులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఉదయం 6 గంటలకే ప్రారంభమయ్యే 2కె రన్ కు ప్రజాప్రతినిధులతోపాటు యువకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని కోరారు.

మన ఊరు-మన బడి పనులు పూర్తి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని మల్లాపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడిలో బాగంగా మంజురైన నిధులతో పనులు పూర్తి చేసినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ, ఉప సర్పంచ్ లు ఫోరం మండల అధ్యక్షులు రఘునథన్ రాము శనివారం తెలిపారు. మన ఊరు - మన బడిలో పనులు చేపట్టడానికి ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక కృషితో మరమ్మతులు, ఇతర పనులకు గాను 14 లక్షలు, కిచెన్‌షెడ్ నిర్మాణానికి 4 లక్షలు ఎన్ ఆర్ఈజిఎస్ కింద మంజూరు చేసినట్లు వారు వివరించారు. మంజురైన నిధుల నుండి పనులను నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పాఠశాలను సుందరంగా తీర్చిదిద్ది విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని , ఏదైన అవసరం ఉన్న గ్రామ పంచాయతీ, గ్రామ అభివృద్ధి కమిటీ నుండి సమకూర్చడం జరిగిందని వివరించారు.


మాట్లాడుతున్న సర్పంచ్ సత్యనారాయణ

సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో శనివారం విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. దివ్యాంగుల పింఛన్లను రూ. వెయ్యిరూపాయలు పెంచుతూ తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు గోపి శ్రీకాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఇస్తున్న రూ. 3,116 రూపాయలకు మరో వెయ్యి రూపాయలను పెంచుతూ నిర్ణయం తీసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్ కు ఎప్పటికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు గోపి శ్రీకాంత్, జిల్లా సెక్రటరీ ఇప్పల రాధ, మండల నాయకులు కుమ్మరి సుఖిదాస్, శంకర్ దాస్, మోతే దేవేందర్, శ్రీరాంసాగర్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పాలాభిషేకం చేస్తున్న వికలాంగులు

అర్బన్ పార్క్ నిర్మాణానికి స్థలం అనువు

స్థలాన్ని పరిశీలించిన ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ పరిధిలో నేషనల్ హైవే కు అనుకూలంగా ఉన్న స్థలంలో అర్బన్ పార్క్ నిర్మించడానికి అనువుగా ఉందని, దానిలో భాగంగానే పరిశీలించినట్లు రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. డిస్టిక్ ఫారెస్ట్ ఆఫీసర్ వికాస్ మీనన్, జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ ప్రజా ప్రతినిధులతో కలిసి శనివారం స్థలాన్ని పరిశీలించారు. అన్ని సదుపాయాలు కల్పించి ఓటింగ్ వాకింగ్ ఏర్పాటు చేయడానికి ఐదు కోట్ల రూపాయలు అవుతుందన్నారు కేంద్ర, రాష్ట్ర నిధుల నుండి ఈ అర్బన్ పార్క్ నిర్మాణం చేపట్టడం జరిగిందని కాశ్మీర్ నుంచి కన్యాకుమారికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు కూడా ఈ అర్బన్ పార్క్ ఎంతో ఆహ్లాదాన్ని ఇస్తుందని అన్నారు. రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డిని రప్పించి స్థలాన్ని పరిశీలించి త్వరగా నిధులు మంజూరు చేయడానికి ప్రయత్నం చేపడతానన్నారు వివరాలను డిప్యూటీ రేంజ్ అధికారి అసిఫోద్దీన్ ఆర్టీసీ చైర్మన్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు డిఎఫ్ఓ కు వివరించారు. ఆయన వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలివేరి గంగాదాస్, నాయకుల పాశం కుమార్, నాయకులు ఫారెస్ట్ అధికారులు ఉన్నారు.

తండాలను జీపీలుగా తీర్చిదిద్దిన ఘనత కేసీఆర్‌దే

రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

నవతెలంగాణ-సిరికొండ

కొన్ని సంవత్సరాల కలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చారని, రూరల్ నియోజకవర్గంలో 58 తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారని, రూరల్ ఎమ్మెల్యే, టీఎస్ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. శనివారం ఆయన సిరికొండ మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండలంలోని జంగిలోడి తండా గ్రామపంచాయతీ నుండి చింతల్ తాండ గ్రామపంచాయతీ వరకు దట్టమైన అటవీ ప్రాంతం, దాదాపు 5 కిలోమీటర్ల రోడ్డు మార్గాన్ని జిల్లా అటవీ అధికారి వికాస్ మీనన్‌తో పరిశీలించారు. తండా ప్రజలు ఏళ్ల తరబడి రోడ్డు మార్గానికి వేచి చూస్తున్న, వారి కల నెరవేరబోతుందని, దట్టమైన అటవీ ప్రాంతంలో రోడ్డు మార్గాన్ని వేయడానికి, క్లియరెన్స్ కొరకు జిల్లా అటవీధికారితో వివరించారు. కొన్నేళ్ల నుండి రామచంద్ర పల్లి, చింతల్ తాండ గ్రామాల ప్రజలు రోడ్డు మార్గాన్ని మంజూరు చేయాలని, పట్టుపట్టడంతో డిఎఫ్ఓ స్వయంగా తన కళ్లతో చూస్తే గాని పని త్వరితగతిన పూర్తి కాదని ఉద్దేశంతో వారిని తీసుకొని రావడం జరిగిందని అన్నారు.ఈ రోడ్డు మార్గంకు అటవీ క్లియరెన్స్ త్వరితగతిన పూర్తి చేయాలని ఆయనను కోరారు. అటవీ క్లియరెన్స్ రాగానే ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో, నిధులు సమకూర్చుకొని తొందర్లో రోడ్డు పనులు ప్రారంభిస్తామని తెలిపారు. తండావాసులు చాలా సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాబోయే రోజుల్లో రోడ్డును వేయించుకొని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందా మని, తాండ ప్రజలు అటవీ అధికారులకు అన్ని విధాలుగా సహకరించాలని, ఎవరు చెట్లను నరకవద్దని ఆయన తాండావాసులను కోరారు. కార్యక్రమంలో జిల్లా ఒలంపిక్ సంఘం ఉపా ధ్యక్షులు, ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్, స్థానిక జడ్పిటిసి మాన్సింగ్ నాయక్, వైస్ ఎంపీపీ తోట రాజన్న, సర్పంచులు రాజారెడ్డి, భూక్య లతా గంగాధర్, రాజు నాయక్, కృష్ణా నాయక్, ఉపసర్పంచ్ రఘువాస్, రెడ్యానాయక్, భూమేష్, రాజు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, తండావాసులు పాల్గొన్నారు.


అటవీఅధికారితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట విజయవంతం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమం మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విజయవంతంగా ముగించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఈనెల మూడు నుండి ప్రారంభమై శనివారంతో ముగిసింది అందులో భాగంగా తొర్లికొండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగం అశోక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వారం రోజులపాటు ఇంటింటికి తిరుగుతూ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలు వద్దు ప్రభుత్వ పాఠశాలలే ముద్దు, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, ఉచితంగా పాఠ్య పుస్తకాల పంపిణీ, రెండు జతల ఏకరూప దుస్తులు, బీడీ స్కాలర్‌షిప్ దాతల సహకారంతో ఉచిత నోట్ పుస్తకాలు పంపిణీ వంటి కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన బడి బయట పిల్లలు 34 మందిని బడిలో చేర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ చైర్మన్ రాజేష్ ,సర్పంచ్ సురేష్, విడిసి సభ్యులు పాల్గొని సహకారం అందించారు.


బడిలో చేర్పించిన చిన్నారులతో ఉపాధ్యాయులు

19 వరకు ఐటీఐ దరఖాస్తులు స్వీకరణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఉపాధి కల్పన, శిక్షణశాఖ వారి పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో (ఐటిఐ) ఉచితంగా అడ్మిషన్ పొంది వివిధ పారిశ్రామిక కోర్సులలో శిక్షణ పొందడానికి 2023 సంవత్సరానికి అడ్మిషన్లు జరుగుతున్నవని బాలుర ఐటీఐ ప్రిన్సిపాల్ ఎం.కోటి రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి ఈనెల 19 వరకు పొడిగించినట్లు జిల్లా కన్వీనర్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో 5 ప్రభుత్వ ఐటిఐలలో 1028 సీట్లు, 3 ప్రైవేటు ఐటిఐలలో 488 సీట్లు ఉన్నాయని అన్నారు. 14 సంవత్సరాల పైబడిన అభ్యర్థులు అర్హులని వయస్సు పరిమితులు లేవని, నోటిఫికేషన్, వివిధ కోర్సుల విద్యార్హతలకు వెబ్ సైట్ https://iti.telangana.gov.in లో చూడాలని సూచించారు. వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని ఐటిఐ కోర్సు ప్రతిపాదికన వెబ్ ఆప్షన్స్ పెట్టి, అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లు స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని తెలిపారు. సీటు పొందడానికి మరిన్ని ఐటిఐ కోర్సులను వెబ్ ఆప్షన్స్ పెట్టాలని పేర్కొన్నారు. మెరిట్, రూల్ ఆఫ్ రిజర్వేషన్, వెబ్ ఆప్షన్స్ ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 9948195654, 9490057403 లకు సంప్రదించాలని పేర్కొన్నారు.

13న సమావేశాన్ని విజయవంతం చేయండి

బీజేపీ పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్‌కుమార్

నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 13న పట్టణంలోని క్షత్రియ కళ్యాణ మండపంలో భారతీయ జనతా పార్టీ, వివిధ మోర్చాల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని బిజెపి పట్టణ అధ్యక్షులు జెస్సు అనిల్ కుమార్ తెలిపారు. బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ గృహం పెర్కిట్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. .ఈకార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాజ్యసభ సభ్యులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు ప్రకాష్ జవదేకర్, పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ విచ్చేస్తారని. తెలిపారుఈ సమావేశానికి బిజెపి వివిధ మోర్చాల కార్యవర్గ కమిటీల నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణలో యువత ఉద్యోగాల కోసం వేచి వేచి ఉసురు తీసుకుంటున్నారని. వారి ఉసురు బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగలక మానదని అన్నారు. పోడు భూముల పట్టా కోసం గిరిజనులు ఉద్యమిస్తుంటే పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం, అసైన్డ్ భూములను కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ నాయకులకు సహకరిస్తున్నారని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాలు ఇస్తామని చెప్పి దగా చేయడం, దళిత బంధు పేరున నిజమైన దళితులకు ఇవ్వకుండా మోసం చేయడం ఈప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు.

చివరికి బీఆర్ఎస్ సర్పంచులు సైతం అప్పులు చేసి గ్రామ అభివృద్ధి చేసిన డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకపోవడంతో వడ్డీలు పెరగడంతో ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి తెలంగాణలో దాపురించిందని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో, ఆర్మూర్ అసెంబ్లీలో సైతం బీజేపీ జండా ఎగరవేయడానికి బీజేపీ వివిధ మోర్చాల కార్యవర్గ సమావేశం ఉందని అన్నారు. ప్రతి కార్యకర్త ఈ సమావేశానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పాన్ శ్రీనివాస్, మీసాల రాజేశ్వర్, భవాని నవీన్, పట్టణ కార్యదర్శి పులి యుగంధర్, చిక్యాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



సీసీ డ్రయినేజీ పనులు ప్రారంభం



సీసీ డ్రయినేజీ పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ బస్టాండ్ సమీపంలో సీసీ డ్రయినేజీ పనులను ఎంపీపీ రజిని కిషోర్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్, సర్పంచ్ ఎమ్మెస్ రమేష్ కుమార్ శనివారం ప్రారంభించారు. ఐదు లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధుల నుంచి, మరో మూడు లక్షల 50 వేల రూపాయలు మండల ప్రజా పరిషత్ నుంచి నిధులతో పనులను ప్రారంభించినట్లు వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య, పండరి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలి

- పీహెచ్‌సీ కంటి వెలుగు ఇన్చార్జి వైద్యాధికారి రాజ్‌కుమార్

నవతెలంగాణ-ఎడపల్లి

మలేరియా నివారణకు చర్యలు తీసుకోవాలని పీహెచ్‌సీ కంటి వెలుగు ఇన్చార్జి వైద్యాధికారి రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మలేరియా వ్యాప్తి నివారణ, డెంగ్యూ, కలరా వ్యాధి నివారణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ భారతి, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పద్మ, అబ్బవ్వ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న శ్రీనివాస్‌రావు

నవతెలంగాణ-వర్ని

మండలంలోని తగిలేపల్లి గ్రామంలో దళిత కాలనీలో నిరుపేద కుటుంబానికి చెందిన మానగిరి అబ్బయ్య నివాస గృహం ఇటీవల కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులకు ఇంటిపైకప్పు ఎగిరిపోవడం.. రెండు రోజుల్లో ఇంట్లో పెండ్లి ఉండటం వల్ల దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబానికి ఆసరాగా రూ.35వేల ఖర్చుతో ఇంటి పైకప్పును డీసీసీ డెలిగేట్, ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్‌రావు శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు తమకు సహాయం చేయడం వల్ల తమ ఇంట్లో వివాహ కార్యక్రమం నిశ్చింతగా జరుపుకోగలిగామని తమకు సహాయం అందించిన కాంగ్రెస్ పార్టీ డెలిగేట్ శ్రీనివాస్ రావుకు జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ డెలిగేట్ గంగాప్రసాద్, కిసాన్ ఖేత్ అధ్యక్షులు గంగప్ప, మాజీ ఎంపీటీసీ శ్రీహరి, సుధులం మాజీ సర్పంచ్ పీర్యానాయక్, మొయినుద్దీన్, హన్మంతరావు, సుధులం జి.అశోక్, సాయిలు, బుత్సనాయక్, జగ్గు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోరాట ఫలితమే వికలాంగులకు ఫించన్ పెంపు

- హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-విలేకరుల బృందం



ఎడపల్లి : పింఛన్ పెంపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పలువురు

ఎడపల్లి : పోరాట ఫలితమే ప్రభుత్వం వికలాంగులకు ఫించన్ పెంచిందని ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ డల్లా సురేష్ తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై వికలాంగులకు ప్రస్తుతం ఇస్తున్న రూ.3016 కంటే అదనంగా రూ.వేయి ఇవ్వాలని డిమాండ్ చేయడం వల్ల సీఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి వికలాంగులకు అదనంగా వెయ్యి పెంచుతున్నట్లు తెలిపారని వివరించారు.

కామారెడ్డి : విజ్ఞాన్ వికలాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల సేవాసమితి వ్యవస్థాపకులు చిప్ప దుర్గాప్రసాద్ మాట్లాడుతూ.. వికలాంగుల పెన్షన్ పెంచుతూ ప్రకటన చేసినందుకు తాము హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పంగ ఈశ్వర్, జక్కరెడ్డి నితీశ్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, రంగ్యానాయక్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని పరమళ్ళ గ్రామంలో వికలాంగులు ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే జాజాల సురేందర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వికలాంగులకు ఫించన్ రూ.1000 పెంచుతూ మంచిర్యాలలో జరిగిన బహిరంగ సభలో ప్రకటించడంతో వికలాంగులు హర్షం వ్యక్తం చేస్తూ గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మిఠాయిలు పంపించేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని మరో వెయ్యి రూపాయలు పెంచడం చరిత్రలో మర్చిపోలేమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పర్వయ్య, ఆర్టీఐ రాష్ట్ర జోనల్ ప్రధాన కార్యదర్శి లేగ్గేల రాజు, వికలాంగుల సంఘం అధ్యక్షులు ఇర్ల లక్ష్మయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు గంట బాబు, బీఆర్ఎస్ నాయకులు చాకలి అషయ్య, కుమ్మరి అశోక్, శ్రీనివాస్, వికలాంగులు సంతు, సాయిలు, పోచయ్య, రాములు, పెంటయ్య, లక్ష్మయ్య, సాయిరాజు, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణపై అవగాహన

నవతెలంగాణ-సదాశివనగర్



మట్టి నమూనాలపై అవగాహన కల్పిస్తున్న సొసైటీ చైర్మన్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు మట్టి నమూనాలను ఏ విధంగా సేకరించాలనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక సొసైటీ చైర్మన్ సదాశివరెడ్డి, ఏఈఓ శ్రీనివాసరెడ్డితో కలిసి రైతులకు మట్టి నమూనాలను తీసుకోవడం ప్రదర్శన రూపంలో ఎండ్రియాల చిన్న రాజేందర్‌గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో చూయించారు. ఈ సందర్భంగా చైర్మన్ సదాశివరెడ్డి మాట్లాడుతూ.. రైతులు అధిక దిగుబడులు సాధించడానికి తప్పనిసరిగా తమ పంట పొలాల నుంచి మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకోవడానికి రైతులు ఎక్కడికో వెళ్లాల్సిన అవసరం లేదని స్థానిక సొసైటీ ఆధ్వర్యంలోనే, భారతీయ వరి పరిశోధన సంస్థ, సేవా స్ఫూర్తి ఫౌండేషన్, ఇఫ్కో, రుద్రూర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం వారి సహకారంతో భూసార పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. మట్టి నమూనాలను అందించిన రైతులకు పది రోజులలోపు రైతులకు ఫలితాలను తెలియజేస్తామని చెప్పారు. రైతులందరూ వర్షాలు పడకముందే తమ పంట పొలాల నుంచి మట్టి నమూనాను సేకరించి, స్థానిక సొసైటీలో తమ పేరు, ఫోన్ నెంబరు, ఇంతకుముందు వేసిన పంట, ఇప్పుడు వేయబోయే పంట, తదితర వివరాలు తెలియజేస్తూ అందించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు బునగారి రాములు, మొసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర మల్లయ్య, సీతగారి నర్సింలు, శేకెల్లి బాలయ్య, ఆకుల రాజు, ఎండ్రియాల శ్రీనివాస్‌గౌడ్, చెరుకు ప్రసాద్, ఆసరాజు, కొండల్‌రెడ్డి, చించనోల లింగం, రహీమ్, భాను, చిన్నగారి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట్‌లో ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

నవతెలంగాణ-లింగంపేట్

మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కామన్ సర్వీస్ సెంటర్ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ ఆదేశానుసారం ఉచిత వైద్య శిబిరాన్ని శనివారం నిర్వహించినట్లు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు భవన నిర్మాణ కార్మికులకు ఇతర కార్మికులకు 151 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్టు తెలిపారు. కార్యక్రమంలో మేస్త్రీ సంఘం మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, గౌరవ మండలాధ్యక్షుడు బొడ్డు బాలయ్య, ఉపాధ్యక్షులు అల్లూరి చిరంజీవి, భాషా, పోచయ్య, కిషన్, అమృత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న నర్సింలు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు ఏగుల నర్సింలు తన సంఘం పరిధిలో గల భిక్కనూర్ గ్రామంలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జొన్నలకు ప్రభుత్వం మద్దతు ధర రూ.2970 ఇస్తుందని తెలిపారు. వాతావరణ మార్పుల దృష్ట్యా జొన్నలను తడవకుండా కప్పి ఉంచాలని రైతులకు సూచనలు చేశారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సుఖేందర్‌రెడ్డి, బాలరాజు, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, భూమయ్య ఆయా గ్రామాల రైతులు, సొసైటీ సీఈఓ విశ్వనాథం, ఇంచార్జ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

నవతెలంగాణ-కోటగిరి



మాట్లాడుతున్న ఎ.విటల్‌గౌడ్

గీతా కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని గీతా పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎ.విటల్‌గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గీతా పని వారాల సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విట్టల్‌గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటీ కూడా అమలు చేయలేకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఎక్సైజ్ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ గీతా కార్మికులు చెట్లు గీయటానికి వెళ్లేటప్పుడు వారికి మోపెడు బళ్లను మంజూరు చేస్తానని చెప్పినా 9 సంవత్సరాల గడిచిన అయినప్పటికీ అమలు చేయలేకపోయారని అన్నారు. ప్రస్తుతం కుల వృత్తులకు బీసీ కార్పొరేషన్ నుంచి లక్ష రూపాయలు మంజూరు చేస్తామని చెప్పినా, సీఎం గీతా కార్మికులకు లక్ష రూపాయలలో ఆప్షన్ లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన గౌడ కులస్తులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. గౌడ సామాజిక వర్గం వెనుకబడిందని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, గీతా కార్మికులకు మోపాడు బళ్లను వెంటనే మంజూరు చేయాలని, బీసీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయల రుణాన్ని గీతా కార్మికులకు వెంటనే వర్తింపచేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కోటగిరి మండలాధ్యక్షులు బి.వెంకట్‌గౌడ్, ఉపాధ్యక్షులు ఎం.నరేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి టి.శ్రీధర్‌గౌడ్, సహాయ కార్యదర్శి, గీతా కార్మికులు ఎస్.సాయి కృష్ణగౌడ్, ఎన్.బాలరాజ్‌గౌడ్, మల్లెపూల శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన కుచన్‌పల్లి పాపవ్వ అనారోగ్యంతో మృతిచెందగా.. బాధిత కుటుంబాన్ని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజల సురేందర్ ఆదేశానుసారం సర్పంచ్ పద్మనాగరాజు శనివారం పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చు నిమిత్తం పాపవ్వ కుటుంబ సభ్యులకు రూ.4వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అధైర్య పడొద్దని అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు నారగౌడ్, ఎల్లయ్య, పోచయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ ప్రారంభం



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీల పరిధిలో బీజేపీ ఆధ్వర్యంలో సెంట్రల్ లైటింగ్‌లను ఏర్పాటు చేసినట్లు ఎంపీపీ రజిని కిషోర్, జడ్పీటీసీ మేక విజయ సంతోష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన రెంజల్ గాంధీ విగ్రహం వద్ద శనివారం సెంట్రల్ లైటింగ్‌ను వారు ప్రారంభించారు. ఒక్కొక్క గ్రామానికి రూ.లక్షా 25 వేల వ్యయంతో వీటిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎంఎస్ రమేష్ కుమార్, మాజీ ఎంపీటీసీ ఎల్.కిషోర్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలి

- డీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవులా

నవతెలంగాణ-కామారెడ్డి (తాడ్వాయి)

పాఠశాల విద్యాశాఖను నాన్ వెకేషన్ డిపార్టుమెంట్‌గా ప్రకటించి, బడి బాట లో పాల్గొనే ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు మంజూరు చేయాలని డీటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి దేవులా కోరారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అన్ని ప్రభుత్వ శాఖలతో పోలిస్తే పాఠశాల విద్యాశాఖ వేకేషన్ డిపార్టుమెంట్‌గా ఉందని తెలిపారు. పాఠశాలలకు విద్యాశాఖ వేసవి సెలవులు ఇస్తుందని, పిల్లల అభ్యసన అభివృద్ధికి మండుటెండల దృష్ట్యా కూడా ఈ సెలవులు ఇవ్వడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. సెలవులు ఉపాధ్యాయులకు అవసరం లేదని ప్రభుత్వం భావిస్తున్నట్లు అనిపిస్తుందని, ప్రతి సంవత్సరం వేసవి సెలవుల్లో బడిబాట ఈ సారి కూడా పాఠశాల విద్యాశాఖ ఎండలు మండిపోతున్న ఈ సమయంలో జూన్ 3వ తేదీ నుంచి బడిబాట షెడ్యూల్ ఇచ్చిందని తెలిపారు. పాఠశాల విద్యాశాఖకు కూడా నాన్ వెకేషన్ డిపార్టుమెంట్‌గా ప్రకటించి వేసవి సెలవుల్లో కూడ ఉపాధ్యాయులను శిక్షణ, ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ తదితర పనులకు ఉపయోగించుకోవాలని ఏండ్లుగా ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ నాన్ వెకేషన్ డిపార్టుమెంట్‌గా ప్రకటించడం లేదని పేర్కొన్నారు. వృత్తి నిబద్ధత, సామాజిక బాధ్యత నినాదంతో పనిచేసే డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ బడి బాట కార్యక్రమాన్ని ఆహ్వానిస్తుందని స్పష్టం చేశారు.

సీఐని సన్మానించిన అంబరీశ్వర ఆలయ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని మండల ప్రజలకు ఉత్తమ సేవలు అందిస్తున్న సదాశివనగర్ సీఐ రామన్‌ను బూంపల్లి అంబరీశ్వర ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి పోచారం శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. దశాబ్ది ఉత్సవాల కామారెడ్డి జిల్లాలో కళాభారతి సురక్ష దినోత్సవం నిర్వహించగా ప్రజలకు తమ సేవలు అందిస్తున్న సీఐ రామన్‌ను అంబరీశ్వర ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు ఉత్తమ సేవలందించిన సీఐ రామన్ ప్రశంసాపత్రం అందుకోవడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కండక్టర్ రాజిరెడ్డి, పడిగెల విట్టల్‌రావు, రుస్తుం రామ్ చంద్రరావు, సుంకరి రమేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-బోధన్



మాట్లాడుతున్న ఎంపీపీ బుద్దె సావిత్రి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం సాలూర మండలంలో ఘనంగా సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బోధన్ ఎంపీపీ బుద్దే సావిత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి కొత్త జిల్లాలను, కొత్త మండలాలను ఏర్పాటు చేసిందని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో సాలుర మండలం ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యే షకీల్ ఆమేర్‌కు, ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన మండలంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు ఎంతో ఉపయోగకరంగా మారిందని అన్నారు. విద్యార్థులకు ధృవపత్రాలు సకాలంలో అందించడం, సకాలంలో రిజిస్ట్రేషన్లు పూర్తి కావడంతో మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. అనంతరం సాలురా మండల తహసీల్దార్ పడాల మమత మాట్లాడుతూ సాలూర మండలం ఏర్పడిన తర్వాత 800లకు పైగా ధృవపత్రాలను జారీ చేసినట్టు తెలిపారు. రిజిస్ట్రేషన్‌లు సకాలంలో పూర్తి చేస్తున్నామని వివరించారు. తాను సాలూర మండలం తొలి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం హూన్సా గ్రామానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పర్బన్న, ఎంపీఓ మధుకర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బుద్దె రాజేశ్వర్, స్థానిక సర్పంచ్ చంద్రకళ, మండలాధ్యక్షులు నరేంద్రబాబు, ఏఈఓలు, మండల ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

త్రిబుల్ ఆర్‌పై అవగాహన ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తూన్న మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సుపరిపాలనలో భాగంగా ఎల్లారెడ్డి మున్సిపల్ సిబ్బంది త్రిబుల్ ఆర్‌పై మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వాహనాలతో శనివారం అవగహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వాహనాలను సిబ్బంది పూలతో సుందరంగా అలంకరించి, మున్సిపల్ కార్యాలయం నుంచి మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ మేనేజర్, మున్సిపల్ మెప్మా ఆర్పీలు, పారిశుద్ధ్య సిబ్బంది వాహనాలతో ర్యాలీగా బస్టాండ్ వరకు చేరుకున్నారు. ప్రజలకు పారిశుధ్యం పట్ల అవగాహన కల్పించారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారవేయొద్దని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తిరిగి మున్సిపల్ కార్యాలయానికి చేకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జీవన్, మేనేజర్ వాసంతి, మెప్మా ఆర్పీలు సోనీ, అమృత, రేఖ, హసీనా, సవిత, కిరణ్, మున్సిబల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నివాసపు గుడిసె దగ్ధం



ఆర్థికసాయం అందజేస్తున్న మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని కన్నాపూర్ తండాకు చెందిన షేక్ యూసుఫ్ నివాసపు గుడిసె శనివారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు దగ్ధమై నిత్యావసర వస్తువులు, రూ.20వేల నగదు దగ్ధమవడంతో విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం, రూ.3వేలు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కన్నాపూర్ తండాలో మొదటి వరుసలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయిస్తామని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంతోష్, వెంకటస్వామి, పరశురాం, చింతకుంట కిషన్, నామాల రవి, జగన్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్‌పై అవగాహన

నవతెలంగాణ-బోధన్



క్విజ్‌పై అవగాహన కల్పిస్తూన్న దృశ్యం

హైదరాబాద్ యూత్ డిక్లరేషన్ ఇన్స్పిరేషన్‌తో జూన్ 18న యువతలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటీషన్ నిర్వహించబడుతుందని తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి దొడ్ల రవీందర్‌రెడ్డి తెలిపారు. శనివారం సాలూర మండలంలోని హూన్స, ఖాజాపూర్, మందర్న గ్రామాలలో యువకులకు, విద్యార్థులకు రాజీవ్ గాంధీ యూత్ ఆన్లైన్ క్విజ్ కాంపిటీషన్‌పై ఆయన అవగాహన కల్పించారు. యువకులకు, విద్యార్థులకు ఆన్లైన్ క్విజ్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ క్విజ్‌లో పాల్గొని 60 నిమిషాల్లో, 60 మల్టీపుల్ ఛాయిస్ క్వశ్చన్స్‌కు ఆన్సర్ చేయాలని వివరించారు. ఈ క్విజ్‌లో ల్యాప్‌టాప్, ట్యాబ్, స్మార్ట్‌ఫోన్, స్మార్ట్‌వాచ్ లాంటి బహుమతులను గెలుచుకోవచ్చని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ 7661899899 నెంబర్‌కు ఒక్క మిస్డ్ కాల్ ఇచ్చి రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. హూన్స సొసైటీ చైర్మన్ మందర్న రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఛిద్రపు అశోక్, సమ్మిశంకర్, ఛిద్రపు రాములు, మనోజ్, గైన లక్ష్మణ్, ప్రకాష్, హనుమాన్లు, భాస్కర్, నాగనాథ్, రమేష్, సుభాష్, నరేందర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాప్ వద్ద బారులు



నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రేషన్ డీలర్ల సమ్మె నిర్వహిస్తారని రేషన్ డీలర్ల జేఏసీ గత నెలలో సమ్మె నోటీసుల ఇచ్చింది, జూన్ 5 నుండి సమ్మెకు వెళ్తామని ప్రభుత్వానికి నోటీసులను అందించింది. ప్రభుత్వం వారు ఇచ్చిన డిమాండ్లను అంగీకరిస్తున్నట్టుగా ప్రకటించడంతో యదా విధిగా రేషన్ షాపులు తెరుచుకున్నాయి. దీంతో రేషన్ షాప్ ల వద్ద లబ్ధిదారులు వరుసలో నిలబడి బియ్యం తీసుకుంటున్నారు.

నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి

4

ఆదివారం 11 జూన్ 2023

పాల కంటైనర్ బోల్తా

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని నిజామాబాద్ హైదరాబాద్ రోడ్డులోని ధర్మారం (బి) గ్రామ శివారులో కృషి దర్శన్ వద్ద శనివారం తెల్లవారు జామున 5 గంటల సమయంలో తిరుమల పాల కంటైనర్ డివైడర్ ను ఢీ కొట్టి బోల్తా పడిందని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాద ఘటనలో డ్రైవర్, క్లినర్ కు స్వల్ప గాయాలయ్యాయి.



బోల్తాపడిన కంటెయినర్

సుపరిపాలనలో అందరికీ ఆదర్శం తెలంగాణ

- ఐడీఓసీలో ఘనంగా తెలంగాణ సుపరిపాలన దినోత్సవం
- హాజరైన ఎమ్మెల్యేలు, జడ్పీచైర్మన్, మేయర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతూ ప్రగతి పథంలో అగ్రగామిగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం అందరికీ ఆదర్శంగా మారిందని వక్తలు కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ సుపరిపాలన దినోత్సవం నిర్వహించారు. జెడ్పి చైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా, ఆశన్నగారి జీవన్ రెడ్డి, నగర మేయర్ నీతూ కిరణ్ తదితరులు విచ్చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన అనంతరం పాలనాపరంగా చేపట్టిన మార్పులు, నూతన సంస్కరణలతో సాధించిన ఫలితాల గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జెడ్పి చైర్మన్ విఠల్ రావు మాట్లాడుతూ,



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త

స్వరాష్ట్రంలో సామాన్య ప్రజానీకానికి పాలనను చేరువ చేస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార వికేంద్రీకరణతో అద్భుత ఫలితాలు సాధించారని అన్నారు. కులమతాలకు అతీతంగా అన్ని పండుగలను అధికారికంగా నిర్వహిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. అధికార వికేంద్రీ కరణతో జిల్లాలు, మండలాలు, పంచాయతీలను ఏర్పాటు చేసి సుపరిపాలన అందిస్తున్నారని వివరించారు. అభివృద్ధి, సంక్షేమ, సామాజిక కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి చేరుతున్నాయని అన్నారు. తెలంగాణలోని ప్రతి పల్లెను పల్లె ప్రగతి ద్వారా అభివృద్ధి చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. శాసన సభ్యులు బిగాల గణేష్ గుప్తా, జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయాలు, ప్రభుత్వ ఉద్యోగుల కృషితో తెలంగాణ ప్రగతి పథాన పయనిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ దార్శనికతతో సుపరిపాలన సాగుతోందని అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, సచివాలయం, నూతన కలెక్టరేట్ భవనాలు, రోడ్ల నిర్మాణాలు, చెరువుల పునరుద్ధరణ, ఇంటింటికీ నల్లాల ద్వారా మంచినీటి సరఫరా, 24గంటల విద్యుత్ సరఫరా, రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మీ వంటి పథకాలు, కార్యక్రమాల ద్వారా తెలంగాణ ప్రభుత్వం సరికొత్త చరిత్ర సృష్టించిందని హర్షం వ్యక్తం చేశారు. 120 అడుగుల ఎత్తుతో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని నెలకొల్పడం, నూతన సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మకం అన్నారు. తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేసుకున్నామన్నారు.

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ... సుపరిపాలన ఫలితంతో ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పెరిగినా, రాష్ట్రంలో సగటున పౌరుల తలసరి ఆదాయం వృద్ధి చెందిందని అన్నారు. అధికార వికేంద్రీకరణతో ప్రజలకు పాలన చేరువయ్యిందన్నారు. కొత్తగా ఉద్యోగాలను భర్తీ చేసుకునే వెసులుబాటు లభించిందన్నారు. మరింత మెరుగైన పాలన అందించాలని ప్రభుత్వం ధరణి, టీఎస్-ఐపాస్ వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, అదనపు కలెక్టర్ చిత్రమిశ్రా, సీపీఓ బాబురావు, టీ ఎన్ జీ ఓ సంఘం జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వేతనాలు సకాలంలో అందించాలి

- బీడీ యాజమాన్యానికి వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని శివాజీ హిమ్మత్‌లాల్ టెలిఫోన్ బీడీ కార్మికులకు నాణ్యమైన మంచి తునికాకు ఇవ్వాలని సకాలంలో వేతనాలు అందించాలని బీడీ యాజమాన్యానికి శనివారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి కిషన్ మాట్లాడుతూ.. బీడీపరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న ఏడులక్షల మంది బీడీ కార్మికులకు సరైన ఉపాధి అందక జీవనం కొనసాగిస్తున్నారని, బీడీ యాజమాన్యం నాసిరకం తునికాకును అందిస్తూ వారి శ్రమని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలు ఎన్ని ఉన్నప్పటికీ కార్మికశాఖ యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆకు తక్కువ వెయ్యడం వల్ల బీడీ కార్మికులు బయట నుండి కొనుగోలు చేస్తున్నారని ఆవేదన చెందారు.

ఇదే క్రమంలో అనేకసార్లు యాజమాన్యానికి ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేసిన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని పేర్కొన్నారు. ఇకనైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి యాజమాన్యంపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మికులచే పెద్ద ఎత్తున ఆందోళనలు చేయిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు మురళి, టేకేదార్లు గంగాధర్, నారాయణ, శ్రీహరి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం.. ఆందోళన వద్దు

- టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్



పరామర్శిస్తున్న మహేష్ కుమార్‌గౌడ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మేమందరం అండగా ఉంటాం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆసుపత్రిలో నాణ్యమైన చికిత్స చేయించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం ఇందల్ వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెత్యారి నవీన్ గౌడ్ అమ్మ అనారోగ్యం పాలు కావడంతో మహేష్ కుమార్ గౌడ్ నవీన్ గౌడ్‌కు మనోధైర్యాన్ని కల్పించారు. ఎల్లవేళలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆయనతోపాటు పీసీసీ ఉపాధ్యక్షుడు తాహేర్ బిన్ హందాన్ ఉన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ ఖేత్ మండల అధ్యక్షుడు ఎల్ ఐ సి గంగాధర్, డిసిసి డెలిగేట్ వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మల్లేష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, లారీ గంగారెడ్డి, దండ్ల రాజన్న, వసంతరావు, నారాయణ, సాయందర్, శంశుద్దీన్ ,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణను కుక్కలు చింపిన విస్తరి చేశారు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై ఎమ్మెల్సీ కవితకు బహిరంగ సవాల్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ వడ్డించిన విస్తరిలా తెలంగాణను ఇస్తే బీఆర్ఎస్ నాయకులు కుక్కలు చింపిన విస్తరి చేశారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం ఎంగిలి చేతితో కూడా ఏనాడు ప్రజలకు సహాయం చేయలేదని ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలకు సమాధానంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీపై అవాకులు చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఏనాడు ఎంగిలి చేతితో కూడా ప్రజలకు మేలు చేయలేదని చెప్పిన కవిత ఏనాడైనా సామాన్య ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేశారా.. అని మోహన్ రెడ్డి ప్రశ్నించారు. అభివృద్ధిపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్ నాయకులకు గాని, ఎమ్మెల్సీ కవితకి లేదని, ఒకసారి సామాన్య జనంలోకి వెళ్లి వారితో మాట్లాడి వారి కష్టసుఖాలు చూస్తే అభివృద్ధి అంటే ఏంటో తెలుస్తుందన్నారు. పారాచూట్‌తో వచ్చి పదవులు అనుభవించే వారికో.. తండ్రి అధికారంలో పదవులు తెచ్చుకుని వారికో.. అర్థం కాదని ఆయన అన్నారు. బహుశా అభివృద్ధి అంటే బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అభివృద్ధినే ఎమ్మెల్సీ కవిత అభివృద్ధిగా భావిస్తున్నారేమో అని సందేహం కలుగుతుందని ఎద్దేవా చేశారు. తాము ఎంగిలి చేత్తో సహాయం చేశామో లేక ఆకలి కడుపులతో అలమటిస్తున్న ప్రజల ఆకలి తీర్చామో ప్రజలకు తెలుసునని అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను వడ్డించిన విస్తరిల అప్పగిస్తే తమరు తమరి తండ్రి కేసిఆర్, తమరి బీఆర్ఎస్ పార్టీ తెలంగాణను అప్పులపాలు చేసి కుక్కలు చంపిన విస్తరి చేసిందన్నారు. ఎంగిలి కూడుకు ఆశపడేది తమరి పార్టీ నేతలేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి చేయలేదని కవిత చెప్పిన మాటలను సవాల్ గా స్వీకరిస్తూ తాముబహిరంగ చర్చకు సిద్ధమన్నారు. కవిత చేసిన వాక్యాలకు కట్టుబడి ఉంటే తమరు గానీ, తమ పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రి గాని చర్చకు రావాలని ఆయన బహిరంగ సవాలు విసిరారు. జిల్లాలో ఏ నియోజకవర్గంలోనైనా, ఏ ఊర్లోనైనా చర్చకు సిద్ధమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీరడి భాగ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంకేట రవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఏలేటి గంగాధర్, జిల్లా కార్యదర్శి తక్కూరి దేవేందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోనగిరి భాస్కర్, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగల ప్రవీణ్, నాయకులు బుచ్చి మల్లయ్య, సుంకటి శ్రీనివాస్, ఉట్నూరు ప్రదీప్, శ్రీరాముల మురళి, కొమ్ముల రాజేందర్, కొమ్ముల రవీందర్, చింతకుంట శ్రీనివాస్, కుందేటి శ్రీనివాస్, అల్లకొండ రాజేష్, పడాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

ప్రశాంతి సైకియాట్రిక్ నూతన భవనంలో ఆసుపత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న వైద్యులు ఉమాశంకర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ప్రశాంతి న్యూరో సైకియాట్రిక్ ఆసుపత్రిని నూతన భవనంలోకి మార్చి ఆసుపత్రిని ప్రారంభించారు, ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ మెంటల్ హెల్త్ అథారిటీ సిఈఓ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. ఉమాశంకర్ హాజరై ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం డాక్టర్ రాజేందర్ సూరినీడు మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో ఎంతోమంది ఎన్నో రకాలుగా మానసికంగా ఇబ్బందులు పడుతూ అనారోగ్య సమస్యలను తెచ్చుకుంటున్నారని అన్నారు. మానసిక రోగులందరికీ వైద్యం అందిస్తూ, రోగులకు అవసరమైతే ఆస్పత్రిలో అడ్మిట్ చేసుకొని వైద్య చికిత్స అందించడం జరుగుతుందని తెలిపారు. సిగరెట్, గుట్కా, మందు, మత్తు పదార్థాలకు బానిసైన వారికి సక్రమమైన చికిత్స అందించి నయం చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వి.జార్జ్ రెడ్డి, డాక్టర్ ఈ. రవింధర్ రెడ్డి, ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ ఎన్.రాంచందర్, ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ జలగం తిరుపతి రావ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఇందిరా తదితర డాక్టర్ లు, ఆసుపత్రి మెనేజింగ్ డైరెక్టర్ సుకన్య సూరి నీడు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ బాలుర బాలికల సంక్షేమ హాస్టల్స్ సమస్యలు పరిష్కరించాలని పిడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. నగర కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లి యూనియన్ ఆఫీస్ లో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు ఎస్కే అషుర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చినా ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల మాత్రం తొమ్మిదేళ్ల కంటే ముందు ఎలా ఉన్నాయో దానికంటే అధ్వాన స్థితిలో, సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత నుంచి సంక్షేమ హాస్టల్లో సమస్యలను పరిష్కరించకపోవడం, ప్రభుత్వం పట్టించుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో భవనాల వసతి, తాగునీటి సమస్య, సరిపడా మూత్రశాలలు, నిద్రపోవడానికి సరిపడా గదులు లేవని తెలిపారు. విద్యార్థుల మెస్ బకాయిలను విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెస్ బకాయిలను పెంచకపోవడం ద్వారా విద్యార్థులు నాసిరక భోజనాన్ని తింటూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టిన పరిస్థితి ఈ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత దాపురించిందని అన్నారు. వెంటనే ప్రతి స్కూలు నుంచి కాలేజీ స్థాయి వరకు విద్యార్థులకు సంబంధించిన సొంత వసతి గృహాలు ఏర్పాటు చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్‌బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు మహిపాల్, సహాయ కార్యదర్శి అజయ్, నాయకులు సలీం, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్న బీఆర్ఎస్

- కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్‌గౌడ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన కులవృత్తుదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అనే పథకం ద్వారా బీసీల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తుందని కాంగ్రెస్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజా నరేందర్ గౌడ్ ఆరోపించారు. శనివారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కులవృత్తుదారులకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం కాదని అర్హత ఉన్న ప్రతి బీసీకి బీసీ బంధు ప్రకటించాలని ఆయన అన్నారు. కుల వృత్తుదారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అని చెప్పి కేవలం కొన్ని కులాలను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారని, అందులో సైతం నియోజకవర్గానికి కేవలం 1200 మందికి అది కూడా ఇంట్లో ఒక్కరికి అది కూడా 55 ఏళ్ల లోపు వారికి అవకాశం ఇస్తూ గతంలో 50వేల పైచిలుకు రుణం తీసుకున్న వారు అనర్హుల్గా పేర్కొంటూ ఇలా అనేక క్రైటీరియాలు పెట్టారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని కులాలకు ఆర్థిక సాయం చేసి మిగిలిన కులాలను విస్మరించడం వల్ల బీసీ కులాల్లో చిచ్చు రేపి తద్వారా కేసీఆర్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. మునుగోడు సమయంలో దళిత బంధు లాగానే గిరిజన బంధు, బీసీ బంధు కూడా ప్రారంభిస్తామని చెప్పి ఇప్పటివరకు దానిపై స్పందించలేదని, హఠాత్తుగా ఇప్పుడు బీసీలు గుర్తుకు రావడానికి కారణం వచ్చే నెలలో ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ తరపున బిసి డిక్లరేషన్ ప్రకటిస్తారని ముందుగానే గ్రహించిన కేసీఆర్ బీసీల మధ్య ఐకమత్యాన్ని దెబ్బతీయడానికి ఇలాంటి పథకంతో ముందుకు వచ్చారని ఆయన అన్నారు. బీసీ సబ్ ప్లాన్ అమలు చేయకుండా మోసం చేశారని, జనాభా దామాషా ప్రకారం నిధుల కేటాయింపు, రాయితీలు, సబ్సిడీలు ఇవ్వడంలో విఫలమయ్యారని ఆయన అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ కార్పొరేషన్ రుణాల కోసం 4.5 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని, వారిలో ఎంతమందికి రుణాలు ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. బీసీ సబ్ ప్లాన్ పై ఇప్పటివరకు స్పష్టత లేదని చట్టబద్ధత చేస్తామని 2017 లో హామీనిచ్చారని కానీ ఇప్పటివరకు అది అమలు కాలేదని ఆయన అన్నారు. ఎంబీసీ కార్పొరేషన్ కేవలం అలంకారప్రాయంగానే ఉందని, ఈ కార్పొరేషన్ కింద ఏటా 1000 కోట్లు ఖర్చు పెట్టామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం 2018-19 75శాతం రుణాలను ఖర్చు పెట్టలేదని, 2020-22లో 100శాతం ఖర్చు చేయలేదని ఆయన అన్నారు.

మూడేళ్లలో బీసీ వెల్ఫేర్ నిధులు లేక అస్తవ్యస్తంగా మారిపోయిందని, మూడేళ్లలో కనీసం ఒక్క రూపాయి కూడా బీసీ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్‌కు ఖర్చు పెట్టలేదు అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఊహించవచ్చని అన్నారు. గడిచిన 5 ఏళ్లలో ప్రభుత్వం 3005 కోట్లను కేటాయించి కేవలం 350 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టిందని ఆయన అన్నారు. 2014 నుండి 2022 వరకు బీసీ సబ్సిడీ రుణాల కోసం రాష్ట్ర ప్రభుత్వం 55,183.57 కోట్లు కేటాయించగా అందులో 17,231.75 కోట్లు మాత్రమే రిలీజ్ చేసిందని అందులో ఖర్చు చేసిందన్నారు. కేవలం 6078.09 కోట్లు మాత్రమేనని ఇక ఎంబీసీ ల కోసం 335 కోట్లు కేటాయించగా మంజూరు చేసింది కేవలం 65.51 మాత్రమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు పేద విద్యార్థుల చదువు కోసం ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ ప్రభుత్వం నీరుగారుస్తుందని, గడిచిన 4,5 సంవత్సరాలుగా ఫీజు రియంబర్స్‌మెంట్ దాదాపు 5వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని వీటిలో బీసీ విద్యార్థులకు సంబంధించి 3000 కోట్లు కాగా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు సంబంధించి రెండు వేల కోట్లు పెండింగ్లో ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 18 లక్షల మంది స్కాలర్ షిప్‌ల కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఇకపోతే విదేశాలలో ఉన్నత చదువులు చదువుకోవాలనుకునే బీసీ విద్యార్థుల కోసం బిసి ఓవర్సీస్ స్కాలర్షిప్లను ప్రవేశపెట్టామని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం 3,000 మంది బీసీ విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే కేవలం 300 మంది విద్యార్థులకు మాత్రమే ఇచ్చారని బిసి ఓవర్సీస్ స్కాలర్షిప్ కోసం గత బడ్జెట్లో 123 కోట్లు కేటాయిస్తే ఖర్చు చేసింది కేవలం 33 కోట్లు మాత్రమేనని ఆయన అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీసీలపై కేసీఆర్ కపటప్రేమ నటిస్తున్నారని ఆయన అన్నారు. ముందటి పథకాలన్నీ పక్కనపెట్టి ఇప్పుడు కులవృత్తి దారులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అని జిత్తుల మారి ఉపాయంతో వస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో బీసీలందరూ తగిన గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివ కుమార్, నగర ఓబీసి అధ్యక్షులు నాగరాజ్, సంజీవ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజానరేందర్‌గౌడ్ నాయకులు

నివాళులు అర్పించిన మంత్రి



మృతదేహంవద్ద నివాళ్లు అర్పిస్తున్న మంత్రి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రముఖ న్యాయవాది పొద్దుటూరి రవీందర్‌రెడ్డి ఆకస్మిక మరణంపట్ల రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి శనివారం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కోంపల్లిలో ఆయన పార్థివదేహానికి మంత్రి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. తన కుటుంబ దగ్గరి ఆత్మీయులు అడ్వొకేట్ పొద్దుటూరి రవీందర్ రెడ్డి (పిపి) మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి ఓదార్చారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.. కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

6 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 6 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైనట్లు ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్ తెలిపారు. ఈ మేరకు పట్టుబడిన 14 గురిపై కేసు నమోదు చేసుకొని 21 మందికి శనివారం నగరంలోని జిల్లా టిటిఐ కౌన్సిలింగ్ సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించారు.

బీసీ కుల వృత్తుల్లో పద్మశాలీలను చేర్చాలి

- బీఎల్‌పీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత

నవతెలంగాణ కంఠేశ్వర్

బీసీ కుల వృత్తుల్లో పద్మశాలీలను చేర్చాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బీఎల్ పి) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సబ్బని లత శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక విధానాల వల్ల పద్మశాలీలు చేనేత వృత్తిని కోల్పోయారని పేర్కొన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం, రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వం పద్మశాలీలను ఆర్థికంగా ఆదుకోకపోవడంతో పద్మశాలి కుటుంబాలు నూటికి 80శాతంబీడీ కార్మికులుగా, ప్రైవేట్ అప్పులతో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బీసీ కుల వృత్తుల లిస్టులో పద్మశాలీలను చేర్చి ప్రతి పద్మశాలి కుటుంబానికి ఐదు లక్షల రూపాయల రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం పద్మశాలీలు ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

గల్ఫ్ జేఏసీ జిల్లా అధ్యక్షుడిగా
పాట్కూరి తిరుపతిరెడ్డి నియామకం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/ఆర్మూర్

గల్ఫ్ వలస కార్మికుల హక్కులు, సంక్షేమం పట్ల నిబద్ధత, నాయకత్వ లక్షణాలను గుర్తించి మనోహరాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ పట్కూరి తిరుపతి రెడ్డిని గల్ఫ్ జెఏసి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ తెలిపారు. శనివారం ఆర్మూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు తిరుపతి రెడ్డికి నియామక పత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా గల్ఫ్ కార్మికులు, పసుపు రైతుల సమస్యలపై పోరాటం చేస్తున్న పట్కూరి తిరుపతి రెడ్డి గల్ఫ్ కార్మికుల ఉద్యమాన్ని ము ందుకు తీసు కెళ్లాలని తెలంగాణ రాష్ట్ర గల్ఫ్ జెఏసి ప్రధాన కార్యదర్శి స్వదేశ్ పరికిపండ్ల కోరారు. ఈ సందర్భంగా పట్కూరి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజలు గల్ఫ్ దేశాలకు ఉద్యోగం, ఉపాధి కోసం వెళుతున్నారని అన్నారు. సురక్షితమైన, చట్టబద్ధమైన వలసల కోసం... అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తామని, హక్కుల కోసం పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కృష్ణా బొండ్ల గల్ఫ్ జెఏసి నాయకులు, పరకాల విఠల్ గౌడ్ మరియు అంగోలి నరేందర్ గౌడ్ పాల్గొన్నారు.



నియామకపత్రం అందజేస్తున్న నాయకులు

పాస్‌పోర్ట్ మిస్సింగ్

నేను నరేష్ కోమన్‌పల్లి,తండ్రి సాయన్న, ఇంటి నెం.1-47/1 గ్రామం సుంకెట్, మండలం మోర్తాడ్, జిల్లా నిజామాబాద్. మా ఇల్లు మారినప్పుడు నా ఒరిజినల్ పాస్ పోర్ట్ నెం. A4571531 పోయినది. ఎవరికైనా దొరికితే 9820703735 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగలరు.